విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-నరసాపురం: అర్జీల పరిష్కారంలో నాణ్యమైన విధంగా దరఖాస్తు దారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం నరసాపురం మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి తమ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టరు వినతులను స్వీకరించారు.ప్రజల నుండి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి మాట్లాడితే స్పందన పరిష్కారం చేసేటప్పుడు ఫిర్యాదు దారునితో మాట్లాడి అతను సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు అన్నారు. స్పందన కార్యక్రమం త్వరలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం కింద జరుగుతుందని అప్పుడు ప్రతి దరఖాస్తుకు సంబంధించి సీఎంవో కార్యాలయం నుండి వాయిస్ మెసేజ్ ఫిర్యాదు దారునికి వస్తుందన్నారు. స్పందనలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, సబ్ కలెక్టరు కలెక్టరు ఎం.సూర్యతేజ ,డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ డి. అఖిల, జీఎస్ డబ్ల్యూఓ కె.సి.హెచ్ అప్పారావు , డి యస్ పి కె.రవి మనోహర ఆచారి పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వేగం వద్దు...ప్రాణం ముద్దు

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్: ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని వేగం వద్దు ప్రాణం ముద్దు అని జిల్లా ఎస్పి మేరీ ప్రశాంతి అన్నారు. ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పందన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదిదారులు వచ్చి జిల్లా ఎస్పి అందజేశారు. సరిహద్దుల గొడవలు, సివిల్ వివాదాలు ఎక్కువగా ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పి తెలిపారు. స్పందన ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సమస్యలను వేగంగా పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లను ధరించాలని, ప్రమాద సమయాలలో హెల్మెట్లు ప్రాణ రక్షణ అవుతుందని గ్రహించాలన్నారు.

సిద్దాపురం గ్రామానికి ఉత్తమ పంచాయతీ అవార్డు

విశాలాంధ్ర - నిడమర్రు: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీలో పనితీరుపై తొమ్మిది విభాగాల్లో ఉత్తమ పంచాయతీలు అవార్డులు సోమవారం నిడమర్రు ఎండిఓ కార్యాలయంలో పంపిణీ చేశారు. నిడమర్రు మండలం సిద్దాపురం గ్రామపంచాయతీ రెండో స్థానంలో ఉత్తమ పంచాయతీ అవార్డు లభించింది. ఎంపీపీ చేతుల మీదుగా సర్పంచ్ ఆదిరెడ్డి సత్యవతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దనుకొండ ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కోడే కాశీ, వైస్ ఎంపీపీ సమయం వీర రాఘవులు, ఆదిరెడ్డి చంద్రరావు, ఎంపీడీవో పివివి ప్రకాష్, పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర -కైకలూరు : న్యాయవాదిపై దాడికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని కైకలూరు బార్ అసోసియేషన్ ఎం ఎస్ ఎస్ రాజు డిమాండ్ చేశారు. బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాది పై దాడికి నిరసనగా కైకలూరు న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు.బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్ఎస్ రాజు ఆధ్వర్యంలో కోర్టు వద్ద న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు.విజయవాడకు చెందిన సీనియర్ న్యాయవాది బత్తిన హరి రామ్‌ను స్తంభానికి కట్టి దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇటీవల కాలంలో న్యాయవాదులపై పదేపదే దాడులు జరుగుతున్నాయని ఇటువంటి చర్యలు దురదృష్టకరమని వాపోయారు. సెక్రటరీ బి లక్ష్మణరావు మాట్లాడుతూ న్యాయవాది హరి రామ్ కు పలు బార్ అసోసియేషన్లు సంఘీభావం తెలిపాయని, రాష్ట్ర వ్యాప్తంగా పలు న్యాయవాద సంఘాలు మద్దతుగా విధులు బహిష్కరించాయని చెప్పారు. దోషులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ చావలి శంకర్ శాస్త్రి ట్రెజరర్ జయమంగళ గంగ ఫణీంద్ర లక్ష్మి, మహిళా ప్రతినిధి ఎండి రజిమున్నీసా, పలువురు న్యాయవాదులు కే కోటయ్య, జితేంద్ర ,రవి ,సిహెచ్ జయప్రకాష్, శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న సర్పంచ్, కార్యదర్శి

విశాలాంధ్ర-ఉంగుటూరు: జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైన సందర్భంగా ఉంగు టూరు గ్రామపంచాయతీకి పురస్కా రాలు అందజేశారు. సోమవారం ఏలూరులో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా ఉంగుటూరు గ్రామ సర్పంచ్ బందారు సింధు మధు బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి కాకర్ల వెంకట గిరిధర్ పురస్కారాలు అందుకున్నారు. గ్రామపంచాయతీ అవార్డు రావ దంతో పలువురు అభినందిం చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.12 (1744533) / 2019/ డి.బి. తేది : 24-04-2023

భీమవరం పురపాలక సంఘ పట్టణ పరిధి పురపాలక సంఘములో షార్టు **టెండరు నోటీసు నెం.2(1-10) /BHI/ APHSCL/ జనరల్/ 15th FC/2023-24/E1** లోని జనరల్ ఫండ్స్ నుండి **7 పనులకు** సంబంధించి **రూ.115.50 లక్షలకు** గాను, **APHSCL** ఫండ్స్ నుండి **1** పనికి సంబంధించి **రూ. 10.90 లక్షలకు** గాను మరియు **15th FC** నిదుల నుండి **2 పనులకు** సంబంధించి **రూ.99.80 లక్షలకు** గాను ఇ- ప్రొక్యూరుమెంటు ద్వారా **టెండర్లు జి.వో.ఎమ్.ఎస్ నెం: 94** లేక దానిపై ఇతర అనుబంధ జి.వోల ప్రకారం రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. మిగిలిన వివరములు ఇప్రొక్యూరుమెంటు మార్కెట్టు www.tender.apeprocurement.gov.in లేదా కమీషనరు, భీమవరం పురపాలక సంఘం, ప.గో.జిల్లా **(ఫోన్/ఫ్యాక్స్/ సెల్: 9849906540, 9849906543)** వారిని సంప్రదించగలరు.

కమిషనరు,
భీమవరం పురపాలక సంఘం

పూర్తి పరిహారమిచ్చాకే ప్రాజెక్టు పనులు చేపట్టాలి

- ఎన్నికల ముందు నిర్వాసితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ప్రచార భేరి ముగింపు సభలో సీపీఐ, సీపీఎం రాష్ట్ర నాయకులు

విశాలాంధ్ర-కుక్కునూరు: పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన సర్వం కోల్పోయి నిరాశ్రయులవు తున్న నిర్వాసితులకు పూర్తి పరిహారం ఇచ్చాకే ప్రాజెక్టు పనులు చేపట్టాలని చట్టాలు చెబుతున్నా చట్టాలను తుంగలో తొక్కి, నిర్వాసితులను ముంచి ఏ ఒక్కరికీ పూర్తి స్థాయిలో పరిహారం ఇవ్వకుండా ప్రాజెక్టు పనులు పూర్తి చేయడం ఎంత వరకు సమంజసం అని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన దేశ రక్షణ ప్రజా భేరి ప్రచార యాత్ర ముగింపు సభ సోమవారం కుక్కునూరు మండల కేంద్రంలో సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు , మైసాక్షి వెంకటా చారి ,ఎర్రంశెట్టి నాగేంద్రరావు అధ్యక్షతన జరిగింది. రెండవ రోజు యాత్ర చీరవల్లి గ్రామంలో మొదలై12గ్రామాల మీదుగా కుక్కునూరులో ముగిసింది. ఈ సందర్భంగా మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ పోలవరానికి నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉన్నా బడ్జెట్లో నిధులను కేటాయించకుండా, పోలవరం ప్రాజెక్టు కాంటూర్ పై కేంద్ర మంత్రులు రోజుకో మాట పూటకో ప్రకటన చేస్తూ రాష్ట్ర ప్రజలను, ప్రాజెక్టు నిర్వాసితులను అయోమయానికి గురిచేస్తూ గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ ప్రకారం గతంలో ఇచ్చిన భూముల రైతులకు ఎకరానికి రూ.5 లక్షలు, ప్రతీ నిర్వాసిత కుటుంబానికి రూ. 10లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ గ్యాస్, డీజిల్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలను అమాంతం పెంచిపేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపిందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారామ్ మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ముగింపు పలికే సమయం ఆసన్నమైందన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండీ మునీర్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్య పరిష్కారం కాక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉందని విమర్శించారు. మండలాన్ని ఒక యూనిట్ గా తీసుకొని నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ ప్రచార బేరి ముగింపు సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబా, సిపిఐ వేలేరుపాడు మండల కార్యదర్శి బాడిస రాము, ఏపి గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కారం ధారయ్య, జిల్లా సమితి సభ్యులు ఐతా సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రా మధు, కొన్నే లక్ష్మయ్య, పిట్టా ప్రసాద్, కరటం వెంకటేశ్వరరావు, బాబూరావు, వి. నాగేశ్వరరావు, వర్మా నరసింహారావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

గణపవరంలో : వ్యవస్థలను విధ్వంసం చేస్తున్న ప్రధాని మోడీ ప్రభుత్వం పతనం కావడం తధ్యమని సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు హెచ్చరించారు. సోమవారం గణపవరం మండలంలో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారభేరి యాత్ర నిర్వహించారు. ఈ ప్రచార భేరీలో పాల్గొన్న భీమారావు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రమాదకర పరిస్థితులు, భయానక వాతావరణం ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మతాలకు, కులాలకు నిలయమైన దేశంలో బిజెపి ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి చిచ్చు పెడుతోందన్నారు. మోడీ పాలన కుబేరులకు తప్ప సామాన్య ప్రజలకు ఏమాత్రం ప్రయోజనకరంగా లేదన్నారు. ఈ ప్రచార భేరి యాత్రలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకటరావు, గణపవరం మండల కార్యదర్శి గంజి రాజు, జిల్లా సమితి సభ్యులు సనపల శ్రీనివాస్, కోనగొల్లయ్య, కే రమేష్, పార్టీ నాయకులు ప్రతివాద గణపతి, బండి రెడ్డి సోమయ్య, పీతల రవి, పెనగంటి శ్రీనివాస్, మరిశెర్ల దుర్గారావు, ఇసుకుల సత్యనారాయణ, యాళ్ల నాగేశ్వరరావు, ఎన్. సింహాచలం, చోడి గింజల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో: ప్రజా ప్రయోజనాలను విస్మరించి పాలన సాగిస్తున్న ప్రజా ద్రోహి మోడీని తరిమికొట్టాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఐ, సిపిఎం దేశవ్యాప్త ప్రచార భేరి పిలుపులో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రధానకూడలి వద్ద ప్రచార భేరి నిర్వహించారు. ఈ సందర్భంగా బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల సమస్య రావణకాష్టంగా ఉందని, నేటికీ పరిహారం చెల్లించకపోవడం దుర్మార్గం అన్నారు. వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ మయం చేయడానికి 3 వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకు తీరని నష్టం కలిగించడానికి పూనుకున్నారన్నారు ఈ ప్రచార బేరి కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, పట్టణ కార్యదర్శి ఎస్ కె బాజీ, దుగ్గిరాల నారాయణరావు,ఎల్లు బోయిన లక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి శుక్ల బోయిన రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయిలో : అకాల వర్షాల వలన మామిడి పంటకు అపార నష్టం జరిగిందని ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు జమలయ్య డిమాండ్ చేశారు.నూజివీడు నియోజకవర్గంలోని 4 మండలాలలో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారబేరి యాత్ర పూర్తి చేసిన సందర్భంగా ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన అనేక సమస్యలను ఆయన ప్రస్తావించారు. నల్లి ,తామర పురుగు,మంగు వలన పూత, పిందె రాలిపోయిందన్నారు. వర్షాలు వడగళ్ల వాన వలన ఈదురు గాలుల వలన ఎకరాకు 4 టన్నుల వరకు కాయరాలి పోయిందన్నారు. మామిడికి బీమా సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నూజివీడు నియోజకవర్గంలో పూర్వం రోజుల నుండి అటవీ భూమి సాగు చేసుకున్న రైతులకు సాగు నమోదు చేయాలన్నారు. సమావేశంలో నియోజక వర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనలో 12 పంచాయతీలకు జిల్లాస్థాయి అవార్డులు

- సూరప్పగూడెం పంచాయతీకి రాష్ట్రస్థాయి అవార్డు

విశాలాంధ్ర-ఏలూరు: గ్రామాల్లో సుపరిపాలన అందిస్తూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో గ్రామ సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మమేకం కావాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం -2023 ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎస్ఎస్ మూర్తి, జెడ్పి సిఇఓ రవికుమార్, డిపిఓ జివికె మల్లిఖార్జునరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో సుస్థిర అభివృద్ధికి కృషిచేసిన 12 మంది గ్రామ సర్పంచ్ లను సత్కరించారు. భీమడోలు మండలం సూరప్పగూడెం పంచాయతీ రాష్ట్ర స్థాయిల్లో ఉత్తమ పంచాయతీగా ఎంపిక అయింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాల్లో సుస్థిర అభివృద్ధికి సర్పంచ్ ల సేవలే ప్రామాణికమన్నారు.ఇటీవల ఉపాధిహామీ, గ్రామ పరిశుభ్రత తదితర అంశాల్లో బుట్టాయిగూడెం గ్రామ సర్పంచ్ జాతీయ స్థాయిలో అవార్డు పొందడం అభినందనీయమన్నారు. కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి అధికారులతో సమన్వయం చేసుకొని సమిష్టికృషితో గ్రామాలను అభివృద్ధి పథంలో నిలపాలన్నారు. జిల్లా పంచాయితీ అధికారి జివికె మల్లిఖార్జునరావు మాట్లాడుతూ జాతీయ పంచాయతీ రాజ్ దినో త్సవం సందర్భంగా తొమ్మిది అంశాలను పరిశీలించి ఈ అవార్డులు ప్రకటించినట్టు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి అందరు భాగస్వాములుకావాలి

విశాలాంధ్ర - లింగపాలెం : గ్రామాలలను అభివృద్ధిలో ఉంచేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని ఎంపిడిఓ ఆశీర్వాదం అన్నారు. జాతీయ స్థాయి పంచాయతీల అవార్డుల ప్రదానోత్సవం లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తమ పంచాయతీలుగా పలు పంచాయతీలను ఎంపిక చేశారు. ఆరోగ్యం, నీటి సమృద్ధి, పరిశుభ్రమైన హరిత గ్రామం, స్వయం సమృద్ధి ఉన్న మౌలిక సదుపాయాలు, సుపరిపాలన, పేదరికం లేని జీవనోపాధి, లింగ సమానత్వం, సురక్షితమైన గ్రామం ఇలా విభజించి అవార్డులు అందించారు. వీటి అమలులో యడవల్లి పంచాయితీకి ఆరు అవార్డులు, అన్నపనేనివారిగూడెం పంచాయితీకి నాలుగు అవార్డులు, కలరాయనగూడెం, ఆశన్న గూడెం, నరసన్న పాలెం పంచాయితీలకు రెండు అవార్డులు చొప్పున, కె.గోకవరం, కొణిజర్ల, ధర్మాజీగూడెం, లింగపాలెం, శింగగూడెం, మఠంగూడెం, రంగాపురం, టీసీహెచ్ఆర్ పాలెం, వేములపల్లి పంచాయతీ లకు ఒక్కొక్కటి చొప్పున అవార్డులు ఇచ్చారు. అవార్డులు వచ్చిన పంచాయితీ సర్పంచ్‌లకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో పంచాయితీ విస్తరణాధికారి జె.ఎం.రత్నకుమార్, జడ్పీటిసి హరినాథ్‌రాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షుఉ మట్టా సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ పాసుపోర్టు పోయినది

సాగి యశో రజని లక్ష్మి, W/o. సాగి వెంకట కృష్ణ లక్ష్మి మధుసూధనరాజు, డో.నెం: 2-133రు, సాగి వారి వీధి, వాటర్ ట్యాంక్ వద్ద, కుముదవల్లి (గ్రా), పాలకోడేరు (మం), ప॥గో॥జిల్లా., నేను ది. 14-03-2023వ తేదీన నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు నెం: **B0942289**ను జిరాక్స్ తీయుంచు నిమిత్తం నా స్వగృహం నుండి భీమవరం తాలూకా ఆఫీస్ సెంటరులో జిరాక్స్ షాపుకు వెళ్తుండగా మార్గ మధ్యంలో పోయినది. మార్గమధ్యంలో ఎంత వెదికినా నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు దొరకలేదు. నా ఒరిజినల్ పాసుపోర్టు దొరికిన వారు క్రింద అడ్రసులో అందచేయ ప్రార్థన.

సాగి యశో రజని లక్ష్మి,
W/o. సాగి వెంకట కృష్ణ లక్ష్మి మధుసూదనరాజు, డో.నెం: 2-133రు,
సాగి వారి వీధి, వాటర్ ట్యాంక్ వద్ద,
కుముదవల్లి (గ్రా),
పాలకోడేరు (మం), ప॥గో॥జిల్లా.,

సురేష్ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

విశాలాంధ్ర - వేలేరుపాడు: మాజీ ఉపసర్పంచ్ తుర్సం సురేష్ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య కార్యకర్తలకు సూచించారు. జిన్నెలగూడెంలో సోమవారం ఏర్పాటు చేసిన తుర్సం సురేష్ సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్ స్తూపం వద్ద సిపిఐ జెండా ఆవిష్కరించగా జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య తుర్సం సురేష్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్తూపం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, పార్టీ పిలుపుమేరకు అనేక పోరాటాలలో ఎంతో చురుకైన పాత్ర పోషించిన వ్యక్తిని కోల్పోవడం పార్టీకి తీరనిలోటన్నారు. మూడు తరాలుగా ఆ కుటుంబం పార్టీకి అనేక సేవలు అందించిందన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే సురేష్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. సురేష్ కుటుంబ సభ్యులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, మండల కార్యదర్శి బాడిస రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబ, కారం దారయ్య, జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జెవి రమణ రాజు, జిల్లా సమితి సభ్యులు ఐతా సురేష్, సిపిఐ నాయకులు పిట్ట వీరయ్య, ఎర్ర మధు, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు,మహిళా సమాఖ్య నాయకులు కరటం సీతామహాలక్ష్మి, పిట్ట సాయమ్మ తదితర నాయకులు సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మేడేను పండుగ వాతావరణంలో నిర్వహించాలి

విశాలాంధ్ర -భీమవరం: మేడే కార్యక్రమాన్ని వాడవాడలా పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు పిలుపునిచ్చారు. మేడే సన్నాహక సమావేశం సోమవారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికాగో లో రక్తం చిందించి సాధించుకున్న కార్మిక హక్కులకు దేశంలో కార్పొరేట్ శక్తులతో ప్రమాదం ఏర్పడిందన్నారు. మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకై అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిలారి మల్లేశ్వరరావు, సిపిఐ, ఎఐటీయుసి నాయకులు చిత్తరంజన్, నీలాపు శ్రీను, సత్యనారాయణ ఆకల రాము, వై.వి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ వెంపటాపునకు ప్రశంసా పురస్కారం

విశాలాంధ్ర-తణుకు: విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో ఇటీవల కొలుసు ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ చిత్ర కళా ప్రదర్శనలో తణుకు పట్టణవాసి ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ వేంపటాపు కు ప్రశంసాపురస్కారం దక్కింది. తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన 40 మంది చిత్రకారులు చిత్రించిన చిత్రాలను ఈ ప్రదర్శనలో ప్రదర్శించారు. చిత్రకారుడు డాక్టర్ వెంపటాపు "ఇన్ మెడిటేషన్" శీర్షిక తో కాంటెంపరరీ శైలి లో చిత్రించిన పెయింటింగ్ ను ప్రదర్శించి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్, కొలుసు ఆర్ట్ ఫౌండేషన్ ఫౌండర్ కొలుసు సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్,ఫైనార్ట్స్ డిపార్ట్మెంట్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇ. శ్రీనివాస రెడ్డి, ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్ సి ఇ ఓ డా. ఇ.శివ నాగి రెడ్డి, ప్రెసిడెంట్ స్టేట్ బి సి వెల్ఫేర్ అసోసియేషన్ ఎల్. వెంగళరావు యాదవ్, గొల్ల నారాయణ రావు, ప్రముఖ చిత్రకారుడు శిల్పి శేషబ్రహ్మం, అల్లు రాంబాబు, వెంపటాపు ను దుశ్శాలువ, ప్రశంసా పత్రం, జ్ఞాపిక, పుష్ప గుచ్ఛంతో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా తణుకు జడ్పీ బాలుర హైస్కూల్ హెచ్. ఎం. ఎస్. వి.ప్రసాద్, టి. ఉమా, జీ.జే.ప్రభువరం,కనకదుర్గేశ్వరి,సీతామహాలక్ష్మి, వీరభద్రమ్, కాశీ, అక్కింసెట్టి రాంబాబు, పాల్ డేవిడ్ రాజు, పి.పెద్ది రాజు ,శ్రీరామ చంద్ర మూర్తి, పాల కృష్ణ , తణుకు పట్టణ పుర ప్రముఖులు తదితరులు వెంపటాపు ను అభినందించారు.

స్పందనలో 265 అర్జీలు స్వీకరణ

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎస్ఎస్ మూర్తి, జెడ్పి సిఇఓ రవికుమార్, డిఆర్డిఏ పిడి విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణరెడ్డి, ఆర్ డిఓ కె. పెంచల కిషోర్ తో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం పనిచెయ్యాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా మలేరియాను అరికట్టడానికి గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి సంబంధిత శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల సహకారంతో మలేరియాని తరిమికొట్టాలని కలెక్టర్ తెలిపారు. స్పందన కార్యక్రమం ద్వారా 265 అర్జీలు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది , అజీదారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి నిధుల పెంపునకు పోరాటాలు ఉధృతం చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం రూరల్: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలకు పరోక్షంగా ఉన్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రతి సంవత్సరం నిధులు కేటాయింపులు కుట్రపూరితంగా తగ్గించడం పేదల ఉపాధికి గండి కొట్టడమేనని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, మండల కార్యదర్శి ఉల్లంకల జయకృష్ణలు విమర్శించారు. సోమవారం తాడేపల్లిగూడెం రూరల్ మండలం చిన్న తాడేపల్లి నీలాద్రిపురం గ్రామాలలో ఉపాధి కూలీల పని ప్రదేశాలలో వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ అభివృద్ధిలో ఉపాధికూలీలు, పేదలకు ఈ చట్టం ఉపయోగించడం వలన చాలా బాగా అభివృద్ధి సూచికలో ఉన్నారన్నారు. దేశంలో 70 శాతం వ్యవసాయ కార్మికులని అన్నారు. నిధులు తగ్గింపు పై, పని ప్రదేశాలలో మెడికల్ కిట్, పనికి కావలసిన పరికరాల కోసం కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వీరి వెంట ఉపాధి కూలీలు ఉన్నారు.

చంద్రబాబుపై రాళ్ల దాడి హేయం

విశాలాంధ్ర-ఏలూరు: టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై రాళ్లదాడి హేయమైన చర్య అని టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్య క్షులు జాలా బాలాజీ సోమ వారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. విద్యావంతుడు,మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రజాస్వామ్యంగా, శాంతియుతంగా నిరసన తెలపాలని వీధి రౌడీలా చొక్కా విప్పుకొని తను అనుచరుల చేత రాళ్ళ దాడి చేయించడం వైసీపీ ప్రభుత్వం దాష్టీకానికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి జగన్ దగ్గర ప్రాపకం, పదవిని కాపాడుకోవడం కోసం ఇంత నీచానికి దిగజారడం సిగ్గు చెటన్నారు. నీకు దమ్మంటే దళితులు, మైనారిటీలు, మహిళల మీద దాడులు నియంత్రించాలని సవాల్ విసిరారు. తక్షణమే ముఖ్యమంత్రి జగన్ మంత్రి ఆదిమూలం సురేష్ ను డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. లేదా మంత్రి పదవిలో ఒక క్షణం కూడా కొనసాగే అర్హత లేదని తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

వ్యవసాయ భూములను ఇళ్ల స్థలాలుగా మార్పు చేస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - గణపవరం: వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా ప్రభుత్వం అనుమతి లేకుండా మార్పుచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని గణపవరం మండలం సరిపల్లె గ్రామపంచాయతీ కార్యదర్శి దైవాల రామాంజనేయులు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సరిపల్లె గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయ భూములు మట్టితో మెరక చేసి ఇళ్ల నిర్మాణాలకు వాణిజ్య అవసరాల నిమిత్తం ప్రభుత్వం అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టకూడదని రెవిన్యూ డివిజనల్ అధికారుల కన్వర్షన్ అనుమతి పొందాలని, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఇ యు డి ఎ) వారి అనుమతి పొందకుండా స్థలాల్లో ఏ విధమైన నిర్మాణాలు చేపట్టరాదని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తే గ్రామపంచాయతీ నుండి భవన నిర్మాణ అనుమతి పత్రం గాని, వాటర్ కుళాయి మంజూరు, కరెంటు కనెక్షన్ కొరకు ఎన్ఓసి గాని ఇవ్వబడవని ఆయన అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు అతిక్రమిస్తే తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

సామాజిక తనిఖీపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు హైస్కూల్లో సోమవారం సామాజిక తనిఖీ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ లక్ష్మీ నారాయణ

మాట్లాడుతూ ప్రతి పాఠశాల తల్లిదండ్రుల కమిటీ కి ఇక్కడ శిక్షణ పొందిన ప్రధానోపాధ్యాయులు ఒకరోజు శిక్షణ ఇచ్చి యాప్‌లో అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్సుపర్సన్ శ్రీ కొరపాటి హరికృష్ణ సామాజిక తనిఖీ పై శిక్షణ ఇచ్చారు. ఉంగుటూరు హై స్కూల్ హెచ్ఎం చంద్రశేఖర్, అన్ని కాంప్లెక్స్ ఛైర్మన్లు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి.ఆర్.పిలు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశానికి 28లోగా దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-టీ నరసాపురం: ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశా నికి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 28వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఆ విద్యా సంస్థల ఏలూరు జిల్లా కన్వీనర్ టీ నరసింహా స్వామి తెలిపారు.అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎపి గురుకుల విద్యాలయ సంస్థచే నిర్వహించ పడుతున్న పాఠశాలల్లో 5,6,7,8 తరగతులకు, జూనియర్ కళాశాలల్లో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల్లో మొదటి సంవత్సరం డిగ్రీ 2023-24 విద్యా సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ గడువు ఈ నెల 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు పొడిగించి నట్లుగా ఆయన తెలిపారు.

మహారాజశ్రీ, కాకినాడ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

I.P. No. 9/2023

Between:
కాటూరి మణికంఠ, S/o. వీరాచారి, డో.నెం. 4-76, రైల్వే వీధి, సుందరి నగర్ కాలనీ, A.P. త్రయం, పెదపూడి మండలం. ...పిటీషనర్

మరియు

1) **కాటూరి దుర్గా భవాని,** W/o. త్రిమూర్తులు, మాలచ్చమ్మ గుడి వీధి, N.T.R. కాలనీ, వేల్పూరు - 534222, తణుకు మండలం, ప॥గో॥జిల్లా.
2) **చెన్నా రంగమ్మ,** W/o. శ్రీను, పెన్నాడ వీధి, వేల్పూరు - 534222, తణుకు మండలం, ప॥గో॥జిల్లా.
3) **వరదపల్లి సీతారామరాజు,** S/o. రామరాజు, శివాలయం వీధి, వేల్పూరు, తణుకు మండలం, ప॥గో॥జిల్లా.
4) **బోడపాటి దుర్గ,** W/o. సత్యనారాయణ, [illegible] వీధి, N.T.R. కాలనీ, వేల్పూరు - 534222, తణుకు మండలం, ప॥గో॥జిల్లా.
5) **కాటూరి రంగారావు,** S/o. కృష్ణ, S.B.I. బ్రాంచ్, వేల్పూరు - 534222, తణుకు మండలం, ప॥గో॥జిల్లా.
6) **గుబ్బాల రమణమ్మ,** C/o. కాటూరి దుర్గాభవాని, W/o. త్రిమూర్తులు, మాలచ్చమ్మ గుడి వీధి, N.T.R. కాలనీ, వేల్పూరు - 534222, తణుకు మండలం, ప॥గో॥జిల్లా.
7) **కొరుటూరి సురేంద్ర,** S/o. సుబ్బారావు, దుర్గగుడి దగ్గర, వేల్పూరు - 534222, తణుకు మండలం, ప॥గో॥జిల్లా.
8) **కాయల సీత,** W/o. వీర్రాజు, పెన్నాడ వీధి, వేల్పూరు - 534222, తణుకు మండలం, ప॥గో॥జిల్లా.
9) **పెన్నాడ పెద్దిరాజు,** S/o. వెంకటేశ్వరరావు, పెన్నాడ వీధి, వేల్పూరు - 534222, తణుకు మండలం, ప॥గో॥జిల్లా.
10) **ఆకుల గణేష్,** S/o. సత్యనారాయణ, వినాయక గుడి దగ్గర, N.T.R. కాలనీ, వేల్పూరు - 534222, తణుకు మండలం, ప॥గో॥జిల్లా.
11) **పెన్నాడ సత్తియ్య @ పొట్టి సత్తియ్య,** S/o. రంగారావు, సత్యనారాయణ స్వామి గుడి వీధి, వేల్పూరు - 534222, తణుకు మండలం, ప॥గో॥జిల్లా.
12) **తెలుకుల సురేష్,** S/o. సుబ్రహ్మణ్యం, చిన్న ఆంజనేయ స్వామి గుడి వీధి, వేల్పూరు - 534222, తణుకు మండలం, ప॥గో॥జిల్లా.
13) **పెట్నాల ప్రభాకరం,** S/o. శ్రీరాదారాం, పెన్నాడ వీధి, వేల్పూరు - 534222, తణుకు మండలం, ప॥గో॥జిల్లా.
14) **వాసం N.V.K. మోహన్ కుమార్,** S/o. ఆదినారాయణ, డో.నెం. 2-47/1, R.V.R. కల్యాణ మండపం వీధి, కొవ్వాడ, కాకినాడ రూరల్.
15) **వేముల సత్యనారాయణ,** S/o. పాపారావు, డో.నెం. 11-120, పెద్ద రామాలయం దగ్గర, కోనేరు వీధి, జి. మామిడాడ.
16) **లదవాల శ్రీను,** S/o. సుబ్బారావు, దుర్గ గుడి వీధి, రైల్వే ట్రాక్ దగ్గర, A.P. త్రయం, పెదపూడి మండలం. ...రెస్పాండెంట్లు

ఈ పిటీషనరు తాను రెస్పాండెంట్లుకు ఇవ్వవలసిన బాకీలు తీర్చగల స్తోమత లేదని తనను Insolvent గా డిక్లేర్ చేయమని వ్రాసి పరిహారమును కోరుతూ పై నెంబరు పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల వాయిదా ది. 04-05-2023వ ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టువారి యెదుట హాజరు అయ్యి తెలుపుకోవలెను.

వాయిదా తేది : 04-05-2023

D. శివాజీ, అడ్వకేట్
డో.నెం.33-1-30/5, గోల్డ్ మార్కెట్ దాసాళీ వీధి, కాకినాడ.
సెల్: 98650 77789

కాకినాడ
ది. 24-04-2023

విశాలాంధ్ర

సార్వాకు క్రాప్ హాలిడే ప్రకటించండి

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఏలూరు జిల్లా ఉంగుటూరులో రైతు కిసాన్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. గోనే సంచులు, ధాన్యం రవాణాకు లారీలు ఏర్పాటు చేయాలని రైతులు, రైతు సంఘాలు, టిడిపి అనేక సార్లు ఆందోళన చేసినా రైతు సమస్యలు పరిష్కారం కావడం లేదు. దీంతో రైతు కిసాన్ సంఘం వారు ముందుకు వచ్చి రైతుల సమస్యలు పరిష్కారం కోసం ఆందోళనకు దిగారు. దీనికి మద్దతుగా తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. రైతుల ఆందోళన దగ్గరకు వచ్చిన తహసీల్దార్ ఏవీ రమణారావు రైతుల సమస్యలను శ్రద్ధగా విన్నారు. రైతులు మాత్రం గోనె సంచులు, లారీల సమస్య ఎక్కువగా ఉందని, పండించిన ధాన్యం రోడ్డుపైనే ఉందని రాత్రనకా పగలనకా ధాన్యం రాశుల వద్దే కాపలాకాస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని సమస్యలతో బాధపడుతున్నామని, ఇంకా వ్యవసాయం చేయలేమని సార్వాకు క్రాఫ్ హాలిడే ప్రకటించండి పాడి గేదెలు కొనుక్కొని జీవనం సాగిస్తామని రైతులు పలు నినాదాలు చేశారు. ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కిసాన్ సంఘవారు చేస్తున్న ధర్నా కార్యక్రమానికి మద్దతు పలికారు. కిసాన్ రైతు సంఘం నాయకులు పరిమి రాఘవులు, టిడిపి నాయకులు పాతూరి విజయ్ కుమార్, సిరిబత్తిన కొండబాబు, కడియాల రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

మండల ఎంపీటీసీ చాంబర్ అధ్యక్షులు నాగరాజుకు సన్మానం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండల సచివాలయ కన్వీనర్, ఎంపీటీసీ సభ్యుడు డాక్టర్ పెనుకొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షులు బందారు నాగరాజును పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు సిగిరెడ్డి సూర్యనారాయణ, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు పుచ్చకాయల విష్ణుమూర్తి ఉంగుటూరు ఇన్‌చార్జి ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు పాల్గొని నాగరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత నాగరాజు మాట్లాడుతూ నన్ను సన్మానించిన ప్రజాప్రతినిధులకు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉంగుటూరులో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-ఉంగుటూరు: గ్రామరాజ్యం ద్వారా రామరాజ్యం ఏర్పాటు చేయాలని గాంధీజీ కలలు కన్నారు ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయం ఏర్పాటు చేసి నెరవేర్చారన్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు పొందిన సర్పంచులకు, ఎంపీటీసీ సభ్యులకు మండల పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి, మండల సచివాలయ కన్వీనర్, ఎంపీటీసీ డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ, ఏలూరు జిల్లా పంచాయతీరాజ్ సెల్ అధ్యక్షులు పుప్పాల గోపి, ఇంచార్జి ఎంపీడీవో ఆంజనేయులు, ఈవోపీఆర్డి షేక్ సంసిద్దిన్, మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షులు పుచ్చ కాయల విష్ణుమూర్తి, మండల ఎంపీటీసీ ఛాంబర్ బందారు నాగరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి సూర్యనారాయణ, సర్పంచులు చదలవాడ ఆనంద్ కుమార్, తమ్మిని శ్రీనివాస్, ఎంపీటీసీ సందక రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు భారతమాత ఫొటోలు అందించిన తపన ఫౌండేషన్

విశాలాంధ్ర-మండవల్లి: తపన ఫౌండేషన్ ఏలూరుకు చెందిన గారపాటి సీతారామాంజనేయ చౌదరి సహకారంతో నియోజకవర్గంలోని 250 ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు లామినేషన్ ఫ్రేమ్ గలిగిన భారతమాత ఫొటోలను సోమవారం అందించారు. భారతమాత ఫొటోలను పంపిణీ చేయాలని మండలానికి చెందిన డిపిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరగా నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు భారతమాత ఫోటోలను అందించి చౌదరి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఒక్కో ఫొటో ఖరీదు రూ.1200 ఉంటుంది. దాతకు ఉపాధ్యాయులు,విద్యాశాఖ సిబ్బంది ధన్యవాదాలు తెలిపి వారి సేవా నిరతిని కొనియాడారు.

పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఎస్.ఆర్.కె.ఆర్ విద్యార్థులు

విశాలాంధ్ర -భీమవరం: ప్రపంచ ప్రఖ్యాతి గడించిన పోలవరం ప్రాజెక్ట్ పరిశీలన ఎంతో అనుభూతినింపిందని ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు సంతోషం వెలిబుచ్చారు. కళాశాల సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఏ.సి.ఎస్.వి ప్రసాద్ పర్యవేక్షణలో అధ్యాపకులు విద్యార్థుల బృందం పోలవరం ప్రాజెక్టును సందర్శించింది.

ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణంలో ఎగువ దిగువ కాఫర్ డ్యాములు, స్పిల్ వే లను పరిశీలించారు. రేడియల్ క్లస్ట్ గేట్స్ వాటి పనితీరు అబ్బురు పరుస్తుందన్నారు. ఎగువ దిగువ కాపర్ డ్యాముల నిర్మాణం పూర్తి కావడంతో మెయిన్ డ్యాం నిర్మాణం చేపట్టేందుకు అక్కడ సన్నాహాలు జరుగుతున్నట్లు అధికారులు చెప్పారని విద్యార్థులు పేర్కొన్నారు. ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ నిర్మాణం పోలవరం ప్రాజెక్టులో ప్రత్యేకత సంతరించుకోనున్నదన్నారు. విద్యార్థి దశలో తాము నిర్మాణాలు స్వయంగా పరిశీలించటం తమ భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ తమ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రతి సంవత్సరం ప్రాజెక్టు నిర్మాణం పరిశీలనకు వెళ్తున్నారని చెప్పారు. ప్రతి సివిల్ ఇంజనీర్ చూడదగిన కట్టడం గా ఆయన పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు పోలవరం ప్రాజెక్టు సందర్శించిన వారిలో డాక్టర్ కె.యం.గణేష్, ఎం.ఎస్.కె.చైతన్య, ఎం.వెంకట్రావు, ఎం.సునీల్, కె.జగదీప్, జి.శబరీష్, బీహెచ్ రేవతి, జి.శ్రీ సత్య ఉన్నారు.

సర్పంచులకు సన్మానం

విశాలాంధ్ర-మండవల్లి: పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్తులో ఉత్తమ సర్పంచులకు సన్మాన కార్యక్రమం సోమవారం ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీరామదుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని మహాత్మాగాంధీ అన్నారని గ్రామఅభివృద్ధిలో సర్పంచులు కీలకభూమిక పోషిస్తున్నారన్నారు.మండలస్థాయిలో అవార్డులు పొందిన సర్పంచులు, కార్యదర్శులను సన్మానించి వారి సేవలను కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు కొనియాడారు. జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, ఎండివో మల్లీశ్వరి, మండలపరిషత్తు అధికారులు, కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

విగ్రహం ధ్వంసం చేసిన కేసులో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: మండలంలోని తాడువాయి పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలోని ఆంజనేయస్వామి పూజా విగ్రహంను ధ్వంసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు జంగారెడ్డిగూడెం సిఐ బాల సురేష్ బాబు తెలిపారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ వివరాలు తెలియచేశారు.గొల్లగూడెం గ్రామంలో తమ కుటుంబీకుల పేర్లు శిలా ఫలకం పై లేకపోవడంతో ఆగ్రహంతో మద్యం మత్తులో ఆంజనేయస్వామి పెద్ద విగ్రహం వద్ద ఉన్న చిన్న పూజా విగ్రహాన్ని పెకిలించినట్లు చెప్పారు.గ్రామస్థులు సోమవారం ఉదయం చూసి పోలీసులకు పిర్యాదు చేశారనీ,వెంటనే ఎస్ ఐ సాగర్ బాబు సంఘటన స్థలానికి చేరుకుని తమదైన శైలిలో విచారించి నిందితుడు ని ఒక గంటలోనే అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు .నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్ట్ కి పంపనున్నట్లు తెలిపారు.

ఉంగుటూరు మండలంలో 15,081 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో ఇంతవరకు 15,081 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఉంగుటూరు తహశీల్దారు కెవి రమణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యాన్ని 372 లారీల ద్వారా రైసు మిల్లులకు రవాణా చేసినట్టు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 6 లక్షల 98 వేల 100 గోనె సంచులను సరఫరా చేశామన్నారు. ఇంకా అధికంగా గోనె సంచులను రప్పించి, రోజుకు 120 నుంచి140 వరకు లారీలను రప్పించు కొని ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లా అధికారుల సూచనలతో ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. మండలంలో 24 రైతు భరోసా కేంద్రాలు ఉండగా, చేబ్రోలు సొసైటీ పరిధిలో 7 కేంద్రాలు, బొమ్మిడీ సొసైటీ పరిధిలో 2 కేంద్రాలు, బాదంపూడి సొసైటీ పరిధిలో 3 కేంద్రాలు, డిసిఎంఎస్ ఏలూరు పెరుగుగూడెం పరిధిలో 9 కేంద్రాలు, ఎఫ్‌పిఓ అంబరుపేట వారి పరిధిలో ఆర్బికేలు ఉన్నాయ న్నారు. ఒక్కొక్క ఏజన్సీకి రెవెన్యూ శాఖ నుండి ఒక్కొక్క స్పెషల్ ఆఫీసర్‌ను, ప్రతి రైతు భరోసా కేంద్రంలో రెవెన్యూ వ్యవసాయ శాఖ వారి సిబ్బంది. ఏజెన్సీ వారి సిబ్బందితో పాటు నియమించి నిర్వహించనున్నామన్నారు.

భూమి రీసర్వేతో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-టి నరసాపురం: భూమి రీసర్వేతో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం

కానున్నాయని డిప్యూటీ తహసిల్దార్ ఎస్ రాధాకృష్ణ తెలిపారు. బొర్రంపాలెం గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు పథకం పై అవగాహన కల్పించడానికి సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భూసర్వేలో చెరువులు, పుంత దారులు, ప్రభుత్వ భూములు విడగొట్టబడతాయని ఆయన తెలిపారు. రైతులు తమ భూమికి సంబంధించిన రికార్డులు అధికారులకు చూపించి భూమి రీసర్వే చేయించుకోవాలి అన్నారు.బొర్రంపాలెం గ్రామ పరిధిలో 4242 ఎకరాల భూమిని రీసర్వే కోసం రికార్డులు పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కృష్ణ,వీఆర్వోలు ఎ. సుబ్బారావు, ఎన్.వి.సుబ్బారావు, సర్వేయర్లు బి. అజిత్, సఫీ ,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీదే విజయం

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: రాబోయే ఎన్నికలలో వైసీపీ దే విజయం అని మండల సచివాలయ కన్వీనర్ వనమా రామకృష్ణ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమం పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వైసిపి ప్రభుత్వానికి ప్రజల ఆదరణ ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అంటించే కార్యక్రమం మండలంలో 80 శాతం పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోర్స పోచమ్మ, సీనియర్ నాయకులు చందా ప్రసాద్, కొప్పుల సత్యనారాయణ, ఉప్పల్ రాంపండు, చిట్టి బొమ్మ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-భీమడోలు: సూరప్పగూడెం గ్రామపంచాయతీని ఇతర గ్రామపంచాయతీలు ఆదర్శంగా తీసుకుని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తింపు పొందాలని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవాని రంగా , ఎంపీపీ కె.రామయ్యలు కోరారు. భీమడోలు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో సూరప్పగూడెం గ్రామపంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపికైందన్నారు. మిగతా గ్రామపంచాయతీల ప్రతినిధులు సూరప్పగూడెంను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం 9 అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామపంచాయతీలను ఎంపిక చేసి ఆయా సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ డి.సత్యనారాయణతో పాటుగా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో : జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండలం లో పలు విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పంచాయితీలకు ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డులను జెడ్పీటీసీ సభ్యులు పోల్నాటి బాబ్జీ, తహసీల్దార్ కే స్లీవ జోజి,ఎంపిడిఓ కిరణ్ కుమార్ చేతుల మీదుగా మెమెంటో, సర్టిఫికేట్ లను పంపిణీ చేశారు. మండలంలోని చక్రదేవరపల్లి గ్రామ పంచాయతీ నీటి సమృద్ధి కలిగిన గ్రామ పంచాయతీ విభాగం లో ఉత్తమ ప్రతిభను కనబర్చినందుకు అభినందిస్తూ మండల స్థాయి తృతీయ ఉత్తమ పంచాయతీ పురస్కారాన్ని 2021-2022 సంవత్సరానికి సర్పంచ్ సాయిల సత్యనారాయణ అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ మా గ్రామాన్ని మంచినీటి సరఫరా విభాగం లో మండలం లో తృతీయ ఉత్తమ పంచాయతీ గా ఎంపిక చేసిన అధికారులకు, ప్రజా ప్రతినిధి లకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుజ్జిబాబు , ఆయా పంచాయతీల కార్యదర్శులు, సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుల ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : పోలీస్ స్పందనకు వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కారం చూపించాలని జిల్లా ఎస్పి యు. రవి ప్రకాష్ పోలీస్ అధికారులు సూచించారు. సోమవారం భీమవరంలోని పోలీస్ సబ్ డివిజనల్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ స్పందనకు 25 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిశీలించి సత్వరమే పరిష్కారం చూపాలన్నారు. వేసవికాలం స్కూళ్లకు సెలవులు కావడంతో ఊళ్ళకు, స్వగ్రామాలకు వెళ్లేవారు తమ విలువైన వస్తువుల్ని జాగ్రత్తపరుచుకోవాలని ప్రజలకు సూచించారు.

ప్రాజెక్టు కాలువలు మరమ్మతులు చేపట్టండి

విశాలాంధ్ర - వేలేరుపాడు : పెదవాగు ప్రాజెక్టు కాలువలు మరమ్మత్తు చేపట్టి పంటలకు సాగునీరు అందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి స్పందన కార్యక్రమంలో సిపిఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని దీంతో చేతికొచ్చిన పంటలను రైతులు నష్టపోతున్నారని వారి పరిస్థితి అర్థం చేసుకొని వెంటనే కాలువలు మరమ్మత్తులు చేయించాలని, సబ్సిడీతో సోలార్ పంపుసెట్లను అందజేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఎస్కే గౌస్, జిల్లా నాయకులు సిరికొండ రామారావు, గడ్డల ముత్యాలరావు, మండల కార్యదర్శి సోయం చంద్రావు, మడి కన్నమ్మ, కురసం నాగరాజు, సోడె రామారావు, సోడే భీమయ్య, రవ్వ ఉస్మాన్, సోయం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వల్లి బాబా దర్గాలో పూజలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం మండలం కొత్తలంక గ్రామంలోని శ్రీ వల్లి బాబా దర్గాలో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. దర్గాను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దర్గాను దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.

జేకేను పరామర్శించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు గ్రామానికి చెందిన జుట్టా కృష్ణ మూర్తి (ప్రజాశక్తి విలేఖరి) తల్లి ఇటీవల మరణించారు. సోమవారం వారి కుటుంబ సభ్యులను రాజమహేంద్రవరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ పరామర్శించారు. ఆయనతో పాటు చాగల్లు మండల టిడిపి సీనియర్ నాయకులు కరుటూరి సతీష్ , జిల్లా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రసాద్, కొవ్వూరు మాజీ ఏఎంసీ చైర్మన్ వేగి చిన్న, పశివేదల గ్రామ ఉప సర్పంచ్ ఆలపాటి సాయి కృష్ణ, పోలిశెట్టి శ్రీనివాస్, (మథర్ థెరిసా సేవా సమితి ప్రెసిడెంట్) పోలిశెట్టి వీర వెంకట్రావు, కొడవటి మెహర్ బాబా, మన్నే అచ్యుత రామారావు, జుట్టా గణపతి, జుట్టా తాతాజీ, జుట్టా రాంబాబు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

26న కోనసీమ వృత్తి కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం వార్షికోత్సవం

విశాలాంధ్ర - మామిడికుదురు : నెల 26వ తేదీ బుధవారం కోనసీమ వృత్తి కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం పంచమ వార్షికోత్సవ వేడుకలు మామిడికుదురు హైస్కూల్ రోడ్డులో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. దివంగత శాసనసభ్యులు ఉండ్రు కృష్ణారావు కళావేదిక పేరుతో ఏర్పాటు చేసిన ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక కళా ప్రదర్శనలు ,కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడునని కళాకారుల సంఘం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వేడుకలలో కళాభిమానులు కళా పోషకులు కళా ప్రియులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపకులు అధ్యక్షులు మంగం సత్యనారాయణ, అడబాల సత్యనారాయణమూర్తి, సంఘ ఉపాధ్యక్షులు ఈలి శ్రీనివాస్, సంఘ గౌరవ అధ్యక్షులు వాసంశెట్టి శంకర్రావు, సంఘ ప్రధాన కార్యదర్శి ఆచంట రాంబాబు, పుచ్చల తాతారావు, ట్రస్ట్ చైర్మన్ ఉండ్రు శ్రీరామారావు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర- కొవ్వూరు :కొవ్వూరు నియోజకవర్గం, కొవ్వూరు మండలం, చాగల్లు, తాళ్లపూడి మండలాలలో ఆదివారం, సోమవారం, కురిసిన అకాల వర్షం కారణంగా వరి పండించిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని వెంటనే ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి, మాజీ అధికార ప్రతినిధి కలగర వెంకటకృష్ణ రంగారావు(కె. వి. కే) అన్నారు. కొవ్వూరు నియోజకవర్గం లో దాన్యపు , కళ్ళాలు, అనేక చోట్ల అకాల వర్షం వలన పూర్తిగా తడిచిపోయి మునిగిపోయినవి. పొలాలలో వరి పంట సగానికి పైగా కోతలకు సిద్ధంగా ఉన్నప్పటికీ సకాలంలో ధాన్యం అమ్మకాలకు రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ఆరబెట్టిన ధాన్యం అనేక చోట్ల రాశులుగా ఉండిపోయిందన్నారు. రైస్ మిల్లర్లు అనేక నిబంధనలు విధించడంతో రైతులు ధాన్యం అమ్ముకోలేకపోతున్నారని వాటిని సవరించి తడిచిన మిగిలిపోయిన కళ్ళాల్లో ఉండిపోయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలాగా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కె.వి.కె అన్నారు .

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి:గ్రామాల్లో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని దేవరపల్లి ఎంపీపీ దుర్గారావు అన్నారు. దేవరపల్లి మండల పరిషత్ కార్యాల యంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముందుగా మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధికారులు, సర్పంచులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారున మండల అభివృద్ధి అధికారి కే ఉమామహేశ్వర శర్మ మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో 15 పంచాయతీలు ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గ్రామాలను 9 అంశాల్లో పూర్తి చేసుకున్న వారికి గ్రామపంచాయతీలకు అవార్డులు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పొట్టి స్వర్ణలత, వైస్ ఎంపీపీ సాది సుబ్బారావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వ తీరుపై తెదేపా నాయకుల మండిపాటు

విశాలాంధ్ర - చాగల్లు : వైకాపా ప్రభుత్వ తీరుపై మాజీ ఏఎంసి చైర్మన్ ఆళ్ళ హరిబాబు సోమవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం ఉందనే అహంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై రాళ్ల దాడి చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధికోసం పాటు పడని అదిములపు సురేష్ బహిరంగంగా రాళ్ల దాడి చేయటం దారుణమన్నారు . రాష్ట్రంలో సైకిల్ గాలి చూసి సైకో ముఖ్యమంత్రికి దడపట్టుకుంటున్నదని, తెలుగుయువత నాయకుడు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి పేర్కొన్నారు. ప్రధానంగా ఆరుగాలం శ్రమించిన రైతన్నలకు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే నాధుడు లేరని వాపోయారు. దీనికి తోడు అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యానికి సరియైన గిట్టుబాటు ధర లేక రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని మాజీ సర్పంచ్ నందిగం శ్రీను, తాళ్లూరి హరిశ్చంద్ర ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం రెండు 30 నిమిషాలకు ఎంపీపీ కెవికె దుర్గారావు అధ్యక్షతన జరుగుతుందని దేవరపల్లి ఎంపీడీవో కే ఉమామహేశ్వర శర్మ తెలిపారు ఈ సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ఎంపీటీసీలు సర్పంచులు ఆయా శాఖలకు చెందిన అధికారులు, గ్రామ కార్యదర్శులు హాజరుకావాలని ఎంపీడీవో ఉమా మహేశ్వర శరణం తెలిపారు.

సంక్షేమ పథకాల పట్ల ప్రజల సంతృప్తి

విశాలాంధ్ర - అనపర్తి : జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్ సర్వే అత్యంత విజయవంతమైన సర్వేగా నిలిచిందని కోటి కుటుంబాలు సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల సంతృప్తి చెంది పాలనకు మద్దతుగా నిలిచారని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వరుకుల సుబ్బారావు అన్నారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరుపుల మాట్లాడుతూ నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రతి ఇంటిని సందర్శించి సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు సమర్థవంతంగా వ్యవహరిస్తున్నారని అంతేకాక సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెడ్డి కార్పరేషన్ డైరెక్టర్, పార్టీ మండల అధ్యక్షులు సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ సెక్రటరీ పోతుల ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ సెక్రటరీ చిర్ల వీర్రాఘవరెడ్డి, జే సి ఎస్ ఇంచార్జ బొడ్డు ముత్యాలరావు, రవిశంకర్, కర్రి శ్రీ వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

సంతాపం

విశాలాంధ్ర-తాళ్లపూడి : తాళ్ళపూడి మండల సర్పంచులు, పంచాయతీ రాజ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో కొవ్వూరు డివిజన్ పంచాయతీ రాజ్ డిఈ బాణవతు సాంబ నాయక్ మృతికి సంతాపాన్ని తెలియపరిచారు. కొవ్వూరు డివిజన్ పంచాయతీ రాజ్ డిఈ బాణవతు సాంబ నాయక్ అనారోగ్యం తో ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యం లో సోమవారం తాళ్ళపూడి లో నాయక్ చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. మండల పరిషత్ ఉద్యోగులు, మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సు

విశాలాంధ్ర-తణుకు: స్థానిక యస్ కె ఎస్ డి మహిళా డిగ్రీ, పిజీ (అటానమస్) కళాశాలలో నాక్, ఐక్యూఏసి ఆధ్వ ర్యంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారి సాజన్యంతో మొదటి రోజు జాతీయ సదస్సు కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ సభకు కళాశాల ప్రిన్సిపాల్ కరుటూరి రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో పరిశోధన పెటెంట్ గా ఎలా మారబోతుంది అనే విషయాలను తెలుసుకోవడం, దానికి సంబంధించిన విధి విధానాలను తెలియజేయడం సదస్సు ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎం. శ్రీదేవి మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో పరిశోధన అనేది ప్రముఖ పాత్ర వహించబోతుందన్నారు. ఈ సదస్సుకు విశిష్ట అతిథిగా విచ్చేసిన డాక్టర్ రమేష్ మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో పరిశోధన అనేది నేటి విద్యార్థులకు చాలా అవసరమన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యతో పాటు అవగాహన అనేది కూడా ముఖ్యం అని తెలియజేస్తూ విద్యార్థులలోని అంతర్గత నైపుణ్యాలను వెలుగులోనికి తీసుకు రాగలిగినప్పుడే మంచి తరాలను అందించగలమన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కళాశాల యాజమాన్యం చేతుల మీదుగా సదస్సు సావనీర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం అతిథులను, విశిష్ట అతిథులను ఘనంగా సత్కరించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి,పరిపాలనాధికారి డా.డి. సుబ్బారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు, వివిధ కళాశాలల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలరాజుకు నిరసన సెగ

విశాలాంధ- కొయ్యలగూడెం: మండలంలో గవరవరం గ్రామపంచాయతీ పరిధి చొప్ప రామన్నగూడెం గ్రామంలో పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం బాలరాజు గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన ఆయనకు గ్రామస్తుల నుండి వ్యతిరేకత ఎదురైంది. ఎమ్మెల్యేగా గెలిచి నాలుగు సంవత్సరాలైన ఇన్నాళ్లకు గ్రామానికి రావడం ఇదే మొదటిసారి అని, గవరవరం గ్రామపంచాయతీకి సర్పంచ్ లేక నిధుల కొరవతో అభివృద్ధి లేకుండా పోయిందని, గ్రామంలోని అనేక సమస్యలు పట్టించుకునే నాధుడే లేడని తెలుగు యువత కార్యదర్శి నల్లూరు గోపికృష్ణ , శాసనసభ్యులు బాలరాజుకు తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారి అధ్వానంగా ఉందని, సిసి రహదారి నిర్మించాలని, స్మశాన వాటికలో మంచినీటి బోరు నిర్మించాలని, గవరవరం, చొప్ప రామన్నగూడెం గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇళ్లల్లో వాడిన నీరు నిలిచిపోతున్నదని, దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, గ్రామంలోని నూతనంగా గృహాలు నిర్మించుకుంటున్న 75 మందికి కాలనీలు తీసివేసారని, స్పెషల్ ఆఫీసర్ ని పంచాయతీ విధుల నుండి తొలగించాలని శాసనసభ్యులను గ్రామస్తులు కోరారు. పరింపూడి గ్రామం నుండి పొంగుటూరు గ్రామం వెళ్లే రహదారిని వర్షం వచ్చినప్పుడు శాసన సభ్యులు వచ్చి పరిశీలించాలని, రైతులు పడుతున్న అవస్థలను తెలుసుకోవాలని గ్రామానికి చెందిన కొడమంచిలి కృష్ణ బాలరాజులు కోరారు.

రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేయాలి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : రైతుల శ్రేయస్సే ధ్యేయంగా సహకార సంఘాల పాలక వర్గాలు పనిచేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీని వాస్ అన్నారు. తాడేరు సొసైటీకి త్రిసభ్య కమిటీ

చైర్మన్‌గా నియ మితులైన కొట్టు త్రినాధరావు (మెంబర్ 2)సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం సహకార సంఘాల ద్వారా రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సహకార సంఘాల బలోపేతానికి కూడా ముఖ్యమంత్రి జగన్ అత్యంత ప్రాధాన్యత కల్పించారని పేర్కొన్నారు. ముందుగా త్రిసభ్య కమిటీ చైర్మన్ కొట్టు త్రినాథ్ సభ్యులు కోమటి రాంబాబు, బుంగా ప్రహ్లాదుడు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు, తుందుర్రు గ్రామ సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీరస్వామి నాయుడు, జొన్నలగరువు సర్పంచ్ సోడదాసి లలిత కుమారి, ఆరేటిశ్రీరామమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న ప్రత్తిపాడు గ్రామపంచాయతీ



విశాలాంధ్ర - ప్రత్తిపాడు : జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు మండలంలో ప్రత్తిపాడు గ్రామమునకు ఆరోగ్యవంతమైన గ్రామంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రథమ అవార్డు రావటం జరిగినది. సదరు గ్రామ పంచాయితీకి గాను కాకినాడ జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల చేతులు మీదగా జడ్పీ సీఈవో ఎన్‌వివి సత్యనారాయణ, డిప్యూటీ సీఈవో రమణ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విక్టర్, ప్రత్తిపాడు ఎంపిడిఓ ఎస్ వెంకటాచలం సమక్షంలో సర్పంచ్ గుడాల విజయ లక్ష్మి వెంకట రత్నం, ప్రత్తిపాడు ఈవోపిఆర్డి కాశి విశ్వనాథ్, పంచాయితీ కార్యదర్శి ద్విభాష్యం శ్రీనివాసరావుకి అవార్డును బహుకరించారు.

తమ్మిలేరుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించండి

విశాలాంధ్ర-చాట్రాయి: శివపురం, చిన్నంపేట గ్రామాల మధ్య ఉన్న తమ్మిలేరు పై హైలెవల్ బ్రిడ్జి నిర్మించి గ్రీన్ ఫీల్డ్ హైవేకి అనుసంధానం చేయాలని కోరుతూ సామాజిక చైతన్య వేదిక ఆర్గనైజర్ ఇవి శ్రీనివాసరావు స్పందనలో వినతిపత్రం అందజేశారు. సోమవారం చాట్రాయి తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న స్పందనలో చాట్రాయి తహశీల్దార్ విశ్వనాథ రావు కి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్వం రోజులలో సుమారు 30 సంవత్సరాల క్రితం వర్షాల ప్రభావం వలన రాత్రి వేళల్లో చిన్నంపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు శివపురంలో వరినాట్లు వేసి వెనుతిరిగి వెళుతుండగా చీకటిలో వరద ఉధృతి కావడంతో వ్యవసాయ కూలీలు కొట్టుకుపోయి చనిపోయారని తెలిపారు.దానిపై స్పందించిన దివంగత నేత మాజీ మంత్రి కోటగిరి విద్యాధరరావు వ్యక్తి గత బాధ్యతగా తీసుకుని కాజ్ వేల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు.మారుతున్న కాలమాన పరిస్థితులు వరదలు ఉధృతి కి వర్షాకాలంలో చిన్నంపేట వైపు రోడ్డు కి పెద్ద గళ్ళు పడటం ఒక ఆనవాయితీ గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు దాని నిర్మాణం అసంపూర్తిగానే ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే చిన్నంపేట కాజ్ వే వద్దనుండి కేవలం 9కిలోమీటర్ల దూరం లో గ్రీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారి పనులు ప్రారంభం అయ్యాయని,చిన్నంపేట తమ్మిలేరుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేస్తే అటు నేషనల్ హైవే కి , సరిహద్దులో వున్న తెలంగాణ రాష్ట్రానికి ప్రయాణ సౌకర్యం,రవాణా సౌకర్యం మరింత మెరుగవుతుందన్నారు. సమస్య ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయాలని ఆయన కోరారు.